# పుట్టినరోజు

ఆయపిళ్ళ రామారావు

[ఒక్కొక్క Birth Day మన జీవితంలో Pass అవుతుందంటే మనం దేశానికి చేయవలసిన సేవకి అవకాశం ఒక్కొక్క Degree తగ్గుతుందన్న మాట.......ఇంక ఆలోచించండి దాని విలువ...!!]

★

ఏమాత్రం వుపాధి ఉన్న వ్యక్తి అయినా 'Birth Day' (పుట్టినరోజు) నాడు కాస్త 'ఖుషీ' గా కనిపిస్తాడు. అలాగని ఏడవాలని కాదు నావుద్దేశం కాని "పుట్టినరోజుకు" దండగచేసే వ్యయప్రయాసాలు మంచిమార్గాల్లో ఉపయోగిస్తే!!! ఆలోచించండి.

ఈ Topic గురించి నన్ను కదిపినవాడు మా వాసు. మా దేవికి ఒక వేలువిడిచిన పింతండ్రి వకీలు గరుడాచలం గారబ్బాయి ఇంటరు (Inter) స్టూడెంటు.

ఎల్లాంటూరా!?

ఆదివారం కదా! ఏమో కాస్త మాఆవిడ ధర్మమా అనియిచ్చిన పెసరట్లు చపాయించి 'కాఫీ' మోతాదు పుచ్చుకున్నా. అయినా ఊరకనే మిషతో వీధిలోకెళ్లి అయ్యరువాడ్ని పలకరించి వచ్చేశా. తెచ్చినకూరల్లా వంటింట్లో పారేసి మా ఆవిడకు మజాగా వండేవిధం బోధపర్చి ఆవిడ "బాబూ, వెళ్లి మీరాతలేవో రాసుకుందురూ. కబుర్లు చెప్పి వట్టుకాదు చెయ్యడం" అనే విసురుతో ఆమాంతంగా గదిలో కుర్చీమీద కూలబడి 'దేన్నిగురించి వ్రాయటమా?' అన్నసందేహంలో దేవులాడుతున్నా. ఆదివారం తప్పిస్తే తిరిగి వారంవరకూ నేను ఆఫీసులో పడేపాట్లు గాడిదేనా పడదేమో అనుకుంటూ. ఇహ...పరిస్థితులుచూస్తే, విశాఖపట్నం చేంతాళ్లలాంటి వ్రాతలువ్రాస్తే నావి నేను చూసుకుని ఆనందించాల్సిందే...విషమపరిస్థితు లేర్పడితే మనవేంచేస్తాం?! 'చిన్న పోత్తు బంగారాన్ని చిక్కడాకులం తేసి రేకులు సాగ్గొట్టాలి' అన్నట్లొచ్చింది మనబ్రతుకు........

"ఏంవోయ్ బావ్జీ, ఏంవిటల్లా మిటకరిస్తున్నావ్" అంటూ కర్టన్ తోసుకుని ఊడిపడ్డాడు వాసు. వాడిలో ఇవాళ కొత్తవాసన వేసింది. రోజూగంట స్థంభాన్ని (Hon'ble Watch Cigarette) కాల్చే మావాడివాళ స్పెషల్ అర్కీ (Scissor) పెట్టి జేబులోంచిలాగి "కాల్చవోయ్ ఇవాళ నువ్వుకూడా" అని ఆఫరుచేశాడు.

"ఊహల్లో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న నేను థాంక్స్, (thanks) అక్కర్లా. ఏంవిటివాళ అంతా యిల్లావున్నావ్" అన్నా.

"తెలీదూ!? ఇవాళ నా బర్తుడే (Birth Day)"

"ఓహో! అదాసంగతి! సిగరెట్ పాకెట్ తీస్తున్నప్పుడు మావాడికి తెలియకుండా క్రిందజారిన సరిక్రొత్తసిల్కు Calendar రుమాలు అతనికందిస్తూ అన్నా. దాంట్లో తనకీర్తిని వ్యాపింపచేస్తోన్న శ్రీవిస్ వారి జాస్మిన్...ఆధనరు తగిలి కాబోలు మాదేవిగారు ఏదోపని వున్నదానిలాగ కర్టెనుప్రక్కనుంచి తొంగిచూసి "నువ్వేనట్రా వాసూ, మీబావగారు యింట్లో జల్లాలెగిరిస్తున్నారేమో అనుకున్నా" అని పలకరించేసి చక్కాపోయింది.

"చూడవోయ్ బావ్జీ ప్లేజరుకోటు కుట్టించుకున్నా...ఎట్లావుంది!!?" చేతులు కిర్రాపెట్టి మిలిటరీ పొస్చరు (Military Posture) పెట్టాడు.

"బాగా, నేవుంది. ఎలాగొక్కి స్నావ్"

"అంతా మొత్తం ముప్పైఆరు రూపాయి లయింది" అన్నాడువాడు 'సాకేంలక్ష్యం' అనే అర్థాన్ని చూపే చిరునవ్వుతో.

"తక్కినవేమం ?"

"ఏదీ మానాన్న దెబ్బలాడగా దెబ్బలాడగా యాభైరూపాయి లిచ్చేడు. వాట్లోనే అన్నీసర్ది ఇవాళ 'జల్సా'కు అయిదురూపాయిలు మాఅమ్మదగ్గిర కటాయించాను." అన్నాడు పొందిగ్గా చేశాననే expression లో మొహం పెట్టి.

"అయితే యాభైఅయిదు రూపాయిలు నీ పుట్టినరోజు ఖర్చు !!" అని వెనక్కి చేరబడ్డాను. యాభై అయిదు రూపాయిలు!...ఓ నెలల్లా చెమటూర్చి కష్టపడితే డిడక్షన్సు (Deductions) తో సహా నాకందేజీతం. వాగుండె గుభేలుమంది. ఏఁవీలేదు! ఏ బెంగాల్ రిలీఫుఫండుకో (Bengal Relief Fund) ఓ అయిదురూపాయిలు యీనెల్లో తగిలాయంటే అంతకి డబుల్ పదిరూపాయిలప్పుడే చేబదుళ్లయాయి ఇంకా వారంరోజులు గడవాలాయె.

"ఒస్, ఇదేమాత్రం ఈ 'య్యెర్' ఒక సబ్జక్టు (Subject) లో డిస్టింక్షన్ (distinction) వస్తే వచ్చేయేడాది మానాన్న 'నూరు' ఇస్తానని promise చేసేడు" అన్నాడు ధైర్యంగా.

వాడికేవిధంగా జవాబియ్యాలో తోచక పర ధ్యానంగావున్నా.

"ఇవాళ" Holiday in Bombay టిక్కెట్లు నీకూ నాకూ pre-book చేయించేను. వస్తావా రావా? అన్నాడు.

"వానూ నీచదువులోవున్న తెలివితేటలు అను భవంలో లేవుసుమా" అన్నా.

ఏఁవోయి. అల్లా రిమార్కు చేశావ్. శాస్త్ర ఫీల్ము బాగుందని ఎవరైనా ఊదేచాలు అందరికన్నా




# 37 సంవత్సరాల క్రితం....

యునైటెడ్ ఇండియావారు మొదటి పాలసీని వ్రాసినప్పుడు మన దేశములో ప్రజలను జీవితభీమా ద్వారా రక్షించవలె నను వుద్దేశ్యము బాల్యావస్థలోనే యున్నది. అది కేవలము ఒక నూతనభావము.

నేడు...యునైటెడ్ ఇండియా
మీరు విశ్వసింపదగిన పేరు

యునైటెడ్ ఇండియావారి యీ విజయము బహు సులభమైనది. అది 37 సంవత్సరాలతో నమ్మదిగాను, జాగ్రత్తగాను, ముందువెనుకలాలోచించుచు రు6,75,00,000 అమలులోనున్న మొత్తము రు. 1,80,00,000 ల ఆస్తులు రు. 39,40,000 ల వార్షికాదాయములను పోగుచేయుచు చేసిన అభివృద్ధి యీ విజయసాధనలు, సంస్థయొక్క పటుత్వము. ప్రాధాన్యములను తెలియపరుస్తున్నవి.

## యునైటెడ్ ఇండియా

లైఫ్ అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్
ఎస్ప్లనేడ్ :: మద్రాస్.

ఇండియాలో అంతటా బ్రాంచీలు, యేజన్సీలు కలవు.

బ్రాంచి ఆఫీసు : రామేశంవీధి, కాకినాడ.
పోస్టుబాక్సు నెం. 281.
టెలిఫోన్: 4475/6. Grams. UNITED, Madras.

ముందు మా అక్కతోనన్నా చెప్పకుండా బయలెడతావు. నీకప్పణ్ణుంచీ సినామాలంటే అసహ్యం? తినగాతినగా గారెలు కనరెక్కాయట"

"నువ్వు నన్నర్థంచేసుకోలా, నీ Birth day celebration (పుట్టినరోజు) మీద నాకసహ్యం పుట్టింది. ఏం గొప్పతనాన్ని ప్రకటించటానికి నువ్వింతలాగ Birth day నాడు తగలెయ్యటానికి. అసలు నువ్వేకాదులే...ఎందరో చదువుకున్న పెద్దమ్మలు పుట్టినరోజు నాడిల్లాగే తగలెడతారు.

"అమ్మా కొస్త బిచ్చమెయ్యండమ్మా ఆదివారము" అంటూ వీధిలోంచి రాళ్లను కరగించే స్వరము,

"ఏయి ఇప్పుడులేదు ఫో. ఆడాళ్లు మళ్లొస్తారు." అంటూ కాల్చినసిగరెట్టు అవతల పారేశాడు వాసు. అవ్యక్తిమీద పడ్డాదేమో కూడా.

"వాసూ. నీదయవల్ల మాదేవి అమిషమ్మీద తనపొందికను హెచ్చుచెయ్యాలనే అవస్థలోకి రాలేదు. నీకెందుకొతొందర?" డొక్కుతో బియ్యాన్ని పట్టుకెడుతూన్న మాదేవిని చూపుతూ అన్నా.

"చూశావా! ఈరోజున నువ్వు తగలేసే వాట్లో యీ ముష్టి దాని ఆకలిని తీర్చగలిగే డబ్బే మాత్రం? Birth day నాడు—నీలాంటివాళ్లు—కాస్తడబ్బుండి మజా లెగరేస్తున్నవాళ్లు, Birth day నాడు ప్రియురాళ్లకు (ఇద్దరిలో ఎవరిదైనాసరే) కోరికలు తీర్చేవాళ్లు, 'టీ' పార్టీలు కొట్టించేవాళ్లూ, చెత్తఫండుకి వేలకివేలు లక్షలకిలక్షలు డబ్బిచ్చేవాళ్లు అవ్వాళే ఆఫీసర్లకు కానుకలర్పించేవాళ్లూ...ఇల్లాటి దరిద్రనారాయణుల్ని ఫీడ్ (feed) చెయ్యరాదూ—ఓవంకచూస్తే భూప్రపంచములోనేకాక మూడు లోకాల్నీ మెషీన్‌గన్ల (Machine Guns) చప్పుడుతోనూ విషవాయువుల్తోనూ నింపేస్తున్న పశుసమానమైన వాళ్లతో మనము పోట్లాడుతున్నాము-ఓవంక చూస్తే అంతులేని రాజకీయ క్లిష్టపరిస్థితులు. ఈరెంటి మధ్యా నలిగిపోతూ దరిద్రదేవతకు వందలాదిగా బలి అవుతూ—ఏయుగములోనూ ఏదేశంలోనూ నిరాహారచావులు (Starvation deaths) అబ్బ తల్చుకుంటే బెంగాలు పరిస్థితి......

"ఏ(వి వాళ లెక్చర్లలో దిగారు. వంటయ్యింది స్నానంపానంచేసి దయచెయ్యండిసార్" అని సడన్ బ్రేకు వేస్తూ తువ్వాలూ సోపుతోన్నూ హాజరయ్యేరు మాహుజూర్ వారు.

"మధ్యాన్నం వస్తానోయ్" అంటూ చల్లగా జారేడు మా వాసు.

అనుకున్న సామెతకు సరిపోగా subject దొరికిందని వెంటనే కాపీతీసేశాను. ఇప్పటికిశలవు.


## చేతిపనుల వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళ తైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పిప్పరమెంట్లు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరీక్షలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టు ఖర్చులు 5 అణాలు.

## కుట్టుపని స్వబోధిని

కోట్లు, ప్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టు కొత్తపద్ధతులు డ్రాయింగులతో గలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీ గ్రంథము చూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీ వారికిని ముఖ్యముగా చేతిలోవుండవలసిన పుస్తకము. ధర అ. 10.

మహారాజ పుస్తకశాల,

12, అరుణాచల మొదలి వీధి, 18, బీటు, మద్రాసు.

## సిద్ధంగావున్నది!!

టార్జాన్ తరగతి మొదటి తెలుగు అడవిచిత్రం. హృదయాలను ఉద్రేకంచేసే వన్యమృగాల పోరాటాలు, ప్రేమ, హాస్యం, మనోహరమైన సంగీతం, సమ్మిళితమైన వినోదకథ.

★

# వనరాణి

★

నటీనటులు :

బ్రిజ్ రాణి

వరలక్ష్మి

కామేశ్వర రావు

కోతిమనిషి గోగో

ఇంకా అనేక వన్యమృగాలు




*Bookings :*

**CHAMRIA TALKIE DISTRIBUTORS**

**MADRAS - SECUNDERABAD - BEZWADA**

**RAJKAMAL PICTURES : : Bangalore City**